




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం| 24 అక్టోబరు 2025

పేజీలు 8


## హంద్రీకి జీడీపీ నీటి విడుదల

● 4వ గేటు ఎత్తి 335 క్యూసెక్కుల నీరు విడుదల



జీడీపీ నాలుగో గేట్ల ఎత్తి నీటి విడుదల చేసిన దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి బుధవారం రాత్రి నుంచి జీడీపీ ఇరిగేషన్ అధికారులు హంద్రీనదికి జీడీపీ 4వ గేట్లు ద్వార నీటి విడుదల చేశారు. ప్రాజెక్టు 4వ గేటు ఎత్తి 335 క్యూసెక్కుల నీటిని హంద్రీనదికి విడుదల చేసినట్లుఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు. గత రెండు రోజులుగా అడపదడప కురుస్తున్న వర్షాల కారణంగా జీడీపీ కి హంద్రీ నుంచి 80 క్యూసెక్కుల నీరు చేరుతుంది. అలాగే బుధవారం సాయంత్రం నుంచి ప్రాజెక్టు ఎగువ

మిగతా 2లో

## శ్రీశైలంలో కార్తీక రద్దీ





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలక్షేత్రంలో గురువారం కార్తీక మాసం భక్తులతో సందడి నెలకొంది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.వేకు జామునే పాతాళ గంగల్లో పుణ్య స్నానాలు ఆచరించి దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. అనంతరం ఆలయ ఉత్తర మాడవీధుల్లోనూ ..గంగాధర మండపం వద్ద కార్తీక దీపాల ను వెలిగి ంచి మొక్కులు తీర్చుకున్నారు.





## బురదకుంట్లో ఇంటి స్థలాలు



అన్యాక్రాంతం అయిన వంక

- కొనేరులు కాదు..దోమల వృద్ధికి నిలయాలు
- వంకలు అన్యాక్రాంతం.. కాలనీలు జలదిగ్బంధం
- ఆ కాలనీల్లో వానలొస్తే ఆందోళన తప్పదు..
- తీవ్ర నష్టాల్లో ఓ ఆయిల్ ఫిల్లింగ్ బంక్
- ఆదోని బైపాస్ రోడ్డు వెంట ఘోరదుస్థితి

స్థలాలు కొని వాటిని ఇతరులు కబ్జా చెయ్యకుండా సిమెంట్ పలకలతో ప్రహరి నిర్మించుకన్న స్థలాల్లో వాన నీరు చేరి కోనేరులను తలపిస్తున్నాయి.. కాని అవి మురుకి నీరుగా మారి దోమలకు నిలయాలుగా రూపాంతం చెందుతున్నా పట్టించుకున్న పాపాన అధికారులు పోలేదు.. నీటి కుంటల్లో పెరిగిన దోమలుతో అంటువ్యాదులు వస్తాయని ఆందోళన చెందుతున్న జనం ఓ పక్క.. వంక కబ్జాలతో వ్యాపార సంస్థల్లో నీరు చేరి నష్టాలు వస్తాయనే వ్యాపురుల్లో భయం మరోపక్క..



ఇంటి స్థలాల్లో నిల్వ ఉన్ననీరు

## పథకాల అమలుకు స్పెషల్ కంట్రోల్ రూం

➲ కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఆరోగ్యం,విద్య, సంక్షేమ వసతి నిలయాలు, మహిళా సంక్షేమ శాఖ, శానిటేషన్‌ల నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్‌డా.ఏసిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్పెషల్ కంట్రోల్ రూంను

మిగతా 2లో




సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

## శ్రీశైలం మల్లన్న సేవలో కేంద్ర మంత్రి



కేంద్రమంత్రికి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

## శ్రీశైలం ఏపీ జెన్కో స్విచ్ యార్డులో చిరుత సంచారం

- భయాందోళన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు
- డ్యాం రహదారిలో తరచుగా చిరుత సంచారం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం కుడి గట్టు జల విద్యుత్ కేంద్రం 220 కె.వి స్విచ్ యార్డ్ వద్ద గురువారం రాత్రి చిరుత పులి సంచారం కలకలం రేపింది.సెక్యూరిటీ గేటు వద్ద చిరుత పులి సంచరిస్తున్న దృశ్యాలను సిబ్బంది వీడియో తీశారు.విధి నిర్వహణలో భాగంగా నిత్యం స్విచ్ ఆర్ట్ నుంచి సుండిపెంటకు ఉద్యోగులు ప్రయాణిస్తూ ఉంటారు.షిఫ్టుల వారిగా అక్కడ ఉద్యోగులు విధులు నిర్వహిస్తుంటారు.

మిగతా 2లో



స్విచ్ యార్డ్ గేటు వద్ద చిరుత పులి సంచార దృశ్యం

# బురదకుంటల్లో ఇంటి స్థలాలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు శివారు నుండి వర్షపునీరు వెల్లే వంకలు అన్యాక్రాంతం అయిన పుణ్యానికి వానలు వస్తే చాలు ఆ కాలనీలు జలదిగ్భంధం అవుతున్నాయి.. వంకలు కబ్జా చేసే రియల్టర్‌లను మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం తోనే ఆదోని బైపాస్ రోడ్డు వెంట ఉన్న కాలనీల ప్రజలకు ఆందోళన తప్పడంలేదు.. వాననీరు నిలువ ఉండి పోయి కోనేరుల్లా ఉండే నివేశ స్థలాలు అన్నీ నీటి కుంటలను తలపిస్తున్నాయి.. సశీలమ్మ కొండ నుండియే కాక తుంగభద్ర దిగువ కాలువ నీరు సీపేజ్ నీరు చేరుకుని సాయిగణేష్ కాలనీ, బీమన్న కాలనీలతో పాటు తిరుమల నగర్ ప్రాంతాల్లో ఇటు గృహ నివాసదారులకు, అటు వ్యాపార వర్గాలకు తీవ్ర నష్టాలతో కష్టాలు చవి చూస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఆదోని బైపాస్ రోడ్డుకు ఆనేకుని ఉన్న ఉషా కిరణ్ ఫిల్లింగ్ స్టేషన్ లోని పెట్రోల్ ట్యాంకుల్లో వాననీరు చేరుకుని దాదాపు 8 లక్షల రూపాయలు నష్టాన్ని తెచ్చిపెట్టింది. ఇక సాయి గణేష్ కాలనీ, తిరుమల నగర్, బీమన్న కాలనీ ప్రజలు ఇళ్ల ముందు నీటికుంటల్లో ఉన్న నీటినిల్వతో దోమలు పెరిగిపోయి అంటువ్యాదులు ప్రబలుతున్నాయి. తిరుమల నగర్ కాలనీ వాసులు నిరసనలు వ్యక్తం చేసిన నేపద్యంలోనే వినుత్నంగా జాతీయ రహదారిపై ఓ ఫ్లెక్సీ పెట్టి కాలనీలో ఉన్న సమస్యలుపై పోష్టరు వేశారు. కాలనీలో ఉన్న ప్రజలు మున్సిపాలిటీకి పన్నుల రూపేనా లక్షల రూపాయలు చెల్లించుకుంటున్నాం అని మున్సిపల్ కార్యాలయం వెల్లి అధికారులను నిలదీసిన సంఘటనలు కూడా లేకపోలేదు. భీమన్నకాలనీలోకి వంక నీరుచేరుకుని కాలనీప్రజలు ఇళ్లలోకిచేరుకునేఅవకాశాలు ఉండవు. అక్కడి నుండి ఉషాకిరణ్ పెట్రోల్ బంకులోనుండినీరు వెంకటసాయి దేవాలయం ముందు రోడ్లు ఎక్కి ప్రవహించడం జరుగుతుంది.

**కబ్జాలతో పెద్ద వంక చిన్నదైంది.. :** నాన్ లే అవుట్‌ల కారణంగా వంక పరంపోగు భూములు ఆన్యాక్రాంతం చేసుకుని ఇంటి నివేశ స్థలాలు విక్రయిస్తున్న నేపద్యంలో వానలొస్తే వర్షపునీరు వెల్లే దారులు లేక ఎక్కడ చూసినా నీటి కుంటలు దర్శనం ఇస్తున్నాయి.. ఈ నాటి కుంటలతోదోమలు, విషపు పురుగులు ఇళ్లలోకి చేరుకుంటున్నాయి. సర్వేనెంబర్ 461, 462లలో జరిగిన కబ్జాలు గుర్తించి చర్యలు తీసుకోవల్సిన అధికారులు తూతూ మంత్రంగా జేసిబితో ఆదోని రోడ్డుపై ఉన్న కల్వర్టులో సిల్టు తీసి చేతులు దులిపేసుకున్నారని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు.

**వివరణకు అందుబాటులోకి రాని అధికారులు.. :** ఆదోని బైపాస్ రోడ్డు పక్కన ఉన్న వంక కబ్జాపై పట్టణ ప్రణాళిక అధికారి రాజేష్‌ను వివరణ కోరేందుకు మేజర్‌న్యూస్ ప్రయత్నించింది. సదరు అధికారి చరవాణిలో అందుబాటులోకి రాలేదు..

ప్రకటన

ఇందు మూలముగా యావన్ మందికి తెలియజేయడం ఏమనగా

క్రింది దాఖలా షెడ్యూలు ఆస్తిని కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా సంజామల మండలం ముదిగేడు గ్రామ కాపురస్తురాలైన కాచణ అరుణమ్మ భర్త రాజశేఖర్ రెడ్డి అను నేను సదరు జిల్లా కోవెలకుంట్ల గ్రామ కాపురస్తుడైన కట్టుబడి హుసేన్‌సా కుమారుడు అబ్దుల్ సుబహాని గారితో **16.04.1984**వ తేదీన కోవెలకుంట్ల సబ్ రిజిష్టరు ఆఫీసులో విక్రయము పొందినాను. సదరు డాక్యూమెంట్ బ్యాంకు లోను నిమిత్తము **15.04.2025**వ తేదీన ముదిగేడు నుండి సంజామలకు బస్సులో ప్రయాణము చేయుచుండగా, నా యొక్క బ్యాగును అందులో ఉన్న డాక్యూమెంట్‌తో సహా పోగొట్టుకున్నాను. నేను చుట్టుప్రక్కల వెతికినాను కానీ నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు దొరకలేదు. సదరు విషయం సంజామల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. నా యొక్క దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల క్రింది షెడ్యూలు చిరునామాకు పంపగలరని కోరడమైనది. షెడ్యూలుః కర్నూలు ప్రస్తుతం నంద్యాల జిల్లా కోవెలకుంట్ల గ్రామ పరిధిలోని భూమికి నెంబరు వారి వివరం సర్వే నెం. **394/1** విక్రయ విస్తీర్ణం **0.12**సెంట్స్ చెక్కుబందిః తూర్పుః దూది ఈశ్వర్ రెడ్డి ఇల్లు, పడమరః మద్దూరు రామసుబ్బారెడ్డి భూమి, ఉత్తరం, ః పాలూరి ఈశ్వర్ రెడ్డి గారి స్థలం, దక్షిణంః పబ్లిక్ రస్తా

ఇట్లు
కాచణ అరుణమ్మ భర్త రాజశేఖర్ రెడ్డి
ముదిగేడు గ్రామము, సంజామల మండలం, నంద్యాల జిల్లా.

## శ్రీశైలం ఏపీ జెన్కో స్విచ్ యార్డులో చిరుత సంచారం

(మొదటి పేజీ తరువాయి)

గత రెండు రోజుల క్రితం కూడా చిరుత పులి స్విచ్ యార్డ్ లోనికి ప్రవేశించి డోర్ దగ్గర పడుకున్న కుక్కను తీసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది.ఈ మధ్యకాలంలో ఏకంగా శ్రీశైలం డ్యాంపైనే చిరుత పులి సంచరించటంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న జల వనరుల శాఖ అధికారులతోపాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది కూడా తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అలాగే సున్నిపెంట నుంచి లింగాలుగట్టు మత్స్యకారులు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల కాలంలో తరచుగా శ్రీశైలం ఘాట్ రోడ్లో చిరుతపులుల సంచారం పరిపాటిగా మారింది. రాత్రి వేళలో డ్యాంపై విధులు నిర్వహించే సిబ్బంది తీవ్ర భయాందోళనకు చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి రాత్రి వేళలో సిబ్బందిచే గస్తీ నిర్వహించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఏదైనా ప్రమాదం జరగకముందే అటవీశాఖ అధికారులు మేల్కోవాల్సిన అవసరం ఉందని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు.

## జీడీపీ మునక భూముల్లోని పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి



తహసీల్దార్ కువినతి పత్రం అందజేస్తున్న మునకభూమి రైతులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో ఉన్న ఆయకట్ట భూములలో నీరు చేరి సాగు చేసిన పంటలు దెబ్బ తిన్నాయని ఆ పంటలకు ప్రభుత్వం సర్వేలు జరిపి వెంటనే రైతులకు పరిహారంఅందజేయలని ఐరన్ బండ గ్రామ రైతులు పాండురంగడు, పెద్దరంగస్వామి, రామ నాయుడు, పాపారావు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత నెల 23వ తేది నుంచి నేటి వరకు దాదాపు 50 రోజులుగా సాగు చేసిన పంటలు నీటిలో మునిగి పోయాయని ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో ఉండే ఆయకట్టు పొలాలో సాగు చేసిన పంటలు వేరుశనగ, ఉల్లి, మిరప, మొక్కజొన్న, వరి, సజ్జ పంటలు 150 ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. కావున అధికారులు సర్వేలు జరిపి పంట నష్టపోయిన రైతులకు పరిహారం కింద ఎకరంకు ఒక లక్ష రూపాయల మేర పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20 ఏళ్లుగా ఇదే తంతు జరుగుతుందని అయినప్పటికి అధికారులు కాని నాయకులు రైతుల గోడు పట్టంచుకోవడం లేదన్నారు. అలాగే ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల గ్రామాలైన ఐరన్బండ, ఎన్నెకండ్ల, నెరుడులప్ప, గోనెగండ్ల, గంజహళ్లి గ్రామాలకు చెందిన 20 మంది రైతులు మా ఆయకట్టు భూములు గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలోని వరద నీటిలో మునిగిపోయాయని అందుకు గాను సర్వేలు జరిపి పంట నష్టపరిహారం ఇవ్వాలని గత నెలలో కలెక్టర్ ను కోరారు. అయినప్పటికి పరిహారం ఇవ్వలేదన్నారు.కేవలం సర్వేలతో సరిపెట్టారన్నారు. మరి కొత్తగా ప్రాజెక్టు కట్ట ఎత్తు పెంచి ఇప్పుడు నిలువ చేసే 4.5 టీఎంసీలకు అదనంగా మరో 1టీఎంసీ నీటిని నిలువ చేస్తే 300 ఎకరాల మేర పంట భూములు నీట మునుగ సీతాయాన్నారు. కావున అధికారులు సర్వేలు జరిపి పంటభూమి నష్టపోయిన రైతులకు ఒక ఎకరంకు రూ.40లక్షలు పరిహారం ఇవ్వాలని ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ విషయంను ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిపరిసామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుటమ్మ రామలక్ష్మి రంగస్వామి రవి ఈశ్వరరెడ్డి శివకుమార్ పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**

నిరక్ష్యరాసులను అక్షరాసులుగా మార్చేందుకు కృషి చేయాలని ఎంపీడీవో వర ప్రసాద్ సూచించారు. గురవారం కోవెలకుంట్లలోని వెలుగు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాసులు కావాలని, ఇందు కోసం అక్ష్యరాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందని అన్నారు. కోవెలకుంట్ల మండలంలో 15 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలలోపు 2200 మంది నిరక్ష్యరాసులను గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందు కోసం 10 మందికి ఒక వాలంటర్ చొప్పున 220 మంది వాలంటర్లను గుర్తించడం జరిగిందని వయోజన విద్యా నోడల్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో వాలంటర్లను ఏర్పాటు చేసి నిరక్ష్యరాసులను అక్షరాసులుగా మార్చేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిరక్ష్యరాసులు ఆయా తరగతుల్లో పాల్గొని అక్షరాలు నేర్చుకోవాలని అన్నారు. ఈ తరగతులను సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో అక్షరాలు నేర్చుకున్న వారికి మార్చిలో రాత పరీక్ష నిర్వహించి పాసైన వారికి ఎన్ఐఓఎస్ కేంద్రం నుంచి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వయోజన విద్యా నోడల ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శేఖర్, వాలంటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీకి జీడీపీ నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలలైన మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, దేవనకొండ తదితర ప్రాంతాలలో ఒక మోస్తారు వర్షం కురియడంతో గురువారం మధ్యహ్నంకు వరద నీరు వచ్చి చేరుతుంది. అలాగే గోనెగండ్ల తుంగభద్ర దిగువ కాలువ ఎస్కేప్ చానల్ ద్వార గాజులదిన్నె ప్రాజెక్ట లోకి 190 క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీ ఇరిగేషన్ అధికారుల విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం గాజలదిన్నె ప్రాజెక్టు లో నీటి మట్టం పూర్తి స్థాయిలో ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రకు నీటి మట్టం(4 టీఎంసీ) 376.70 మీటర్లు ఉంది.

## పథకాల అమలుకు స్పెషల్ కంట్రోల్ రూం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల నిరంతర పర్యవేక్షణకు, సంబంధిత విభాగాల పథకాల అమలులో ఫిర్యాదులను స్వీకరించి, వాటి సత్వర పరిష్కారం కోసం కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, ఇందుకోసం సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూంలో విధులు కేటాయించిన సిబ్బందికి శుక్రవారం మధ్యాహ్నం, శనివారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏమైన సమస్యలుంటే టోల్ ఫ్రీం నెం. 1800 425 4299ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, సెట్కూరు సిఈఓ డా.కె వేణుగోపాల్ పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో కేంద్ర మంత్రి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్ గురువారం దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా.. ఈవో శ్రీనివాసరావు శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు, చిత్రపటంతో సత్కరించారు.

## గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేష్**



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని శ్రీరంగాపురం, రామళ్ళకోట, మల్లెపల్లి, చెరుకులపాడు, కొసనపల్లి, రత్నపల్లి, సర్పరాజపురం తదితర గ్రామాలలో భారీగా గుంతలు పడి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా సిసి రోడ్లు కూడా వేయించలేని స్థితిలో ఉందాని ప్రశ్నించారు. రోడ్డులో ప్రయాణిస్తున్న వాహనదారుల వాహనాలు చెడిపోవడం, ద్విచక్రవాహనాలలో వెళ్ళున్న వాహనదారులు బురదలో పడి తీవ్ర గాయాలపాలౌతున్నారన్నారు. అలాగే అవ్యవసరమైన అంబులెన్స్, గ్యాస్, సివిల్ సప్లైకి సంబందించిన బియ్యం వాహనాలు వెళ్ళలేని పరిస్థితిల్లో రోడ్డు మారాయన్నారు. ప్రభుత్వం వెంటనే శ్రీరంగాపురం గ్రామంతో పాటు రామళ్ళకోట గ్రామంలో సిసి రోడ్లను, డ్రైనేజి నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు మేలు చేస్తామని కనీసం రోడ్లు కూడా వేయించలేకపోతున్నారని ఆరోపించారు.

## శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ.4.8 కోట్లు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు.ఈ హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,08,69,958 నగదు రాబడిగా లభించింది.ఇందులో హుండీల ద్వారా రూ. 3, 97,30,582,అన్న ప్రసాద వితరణ హుండీల ద్వారా రూ.11,39,376 మొత్తం వెరసి రూ 4,08,69,958 లభించాయి. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 639 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు,3 కేజీల 480 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 363 యుఎస్ఏ డాలర్లు,30 యు.ఏ.ఈ దిర్హమ్స్,1 కువైట్ దినార్,5 సౌదిరియాల్స్ ,1కత్తార్ రియాల్స్,62 సింగపూర్ డాలర్లు, 40 కెనడియన్ డాలర్లు,20 ఇంగ్లాడ్ పౌండ్స్,27మలేషియా రింగిట్స్, 200 ఓమన్ బైసా, 6,20,000 కొరియా ఓన్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బంది, శివ సేవకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాలి





**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యా ప్రమాణికలను పెంపొందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు ఖచ్చితమైన బోధన బోధించాలని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సముయోలు అన్నారు. గురువారం చాగలమర్రిలోని, జిల్లా పరిషత్ బాలుర, బాలికల కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు అందించే బోధన విధానాన్ని ఆయన పరిశీలించారు.విద్యార్థులతో విద్యా సామర్థ్యం పెంచి ప్రతి విద్యార్థికి సులభమయ్యే పద్ధతిలో మంచి విద్య బోధించాలని సూచించారు. తనిఖీల్లో భాగంగా అసెస్మెంట్ బుక్, ఎఫ్ఏ -వన్ ఎఫ్ ఏ -2 పరిశీలించి కరెక్షన్ చేయడం జరిగింది. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకు సిద్ధం చేసి ప్రత్యేక పునరావత తరగతులను నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా తయారు చేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతాపూర్వకంగా మంచి భోజనము, పోషకాలతో పాటు నాణ్యతను అందించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం చూచి సంతృప్తి చెందారు. నిర్వాహకులను అభినందించారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులపై ఉపాధ్యాయులు పైశాచికత్వం పాటిస్తే అలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల కళాశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాన్ వెజిటేరియన్‌లో నాణ్యత తక్కువ తూకంతో కూడిన చికెన్ అందిస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయని కచ్చితంగా వారికి కేటాయించిన తూకంలోనే చికెన్ అందించి, రోజు అందించే గుడ్లలో కూడా 50 గ్రాములకు తక్కువ ఉంటే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ లు అనురాధ న్యాయమతుల్లా, ప్రధాన ఉపాధ్యాయులు జీవయ్య, శివలక్ష్మి స్వప్న ఆర్ జె డి సాక్షిగా కస్తూరిబా గురుకుల పాఠశాలలో 7,8,9 విద్యార్థునులకు గుడ్లు పంపిణీ చేయకపోవడం కొసమెరుపు..

# కల్తీ మద్యం గుర్తించడానికి ప్రత్యేక యాప్

**టిడిపి నేత నరవరమాకాంత రెడ్డి**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నకిలీ మద్యాన్ని గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ ను ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని మద్యం కొనే ముందు మద్యం వినియోగదారుడు సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే సీసా నెంబర్ తయారీ తేదీ రిటైలర్ పేరు దుకాణదారుడు పేరు ఎమ్మార్పీ రేటు సరుకు పేరు వివరాలు వస్తాయని రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమాకాంతరెడ్డిఅన్నారు. గురువారం పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక లక్ష్మీవైన్ షాపు ముందు.వారు మందు బాబులకు కల్తీ మద్యం గుర్తించడానికి ప్రత్యేక యాప్ క్యూ ఆర్ కోడ్ గురించి ఆయన వివరించారు. అలాగే గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వపై రుద్దడానికి వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని గతంలో డిజిటల్ పేమెంట్స్ లేవు అన్ని అవినీతి మరకలు కోట్ల రూపాయల అవినీతి సొమ్ము అట్ట పెట్టుల్లో, గోల్డ్ బిస్కెట్లు దొరికాయన ఇలాంటివారు నారా చంద్రబాబునాయుడుకి అవినీతి మరక అంటించడానికి ప్రయత్నిస్తే తిరిగి మీకే తగులుతుందన్నారు. గతంలో కూడా నారాసుర రక్త చరిత్ర అని బురద చల్లె ప్రయత్నం చేశారు. చివరికి ఏం జరిగిందో అందరికీ తెలుసుఅని చంద్రబాబు నాయుడు విజినరీ లీడర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ మీసేవ ఆంజనేయులు. నౌలకల్ నరసింహులు, మానప్ప. నగేష్. కాజా. ముక్కరన్న. పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉర్దూ స్టడీ మెటీరియల్ విడుదల




ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ మీడియంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్‌ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తర గతి స్టడీ మెటీరియల్‌ను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం ఆవిష్కరించారు. సీఈడిఎం సంచాలకుడు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ, ఎండి యాకుబ్‌బాషా అధ్యక్షతన స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువల్ల ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో స్టడీ మెటీరియల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు యుపిఎస్‌సి,ఏపీపీఎస్సీ, టెట్, నీట్, డిఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సీఈడిఎం ద్వారా పంపుతున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకుబ్‌బాషాను మంత్రి ఫరూక్ ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌళిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సీఈడిఎం సంచాలకుడు యాకుబ్‌బాషా మాట్లాడుతూ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పదవ తరగతి పరీక్షలకు ఆరు నెలలు ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను రూపొందించడం జరిగిందన్నారు. నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ విద్యార్థినులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. డీఈఓ జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ కార్పొషన్ ఫైనాన్స్ సభ్యులుగా దేవెళ్ల వెంకటరాముడు

**నందవరం, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర బిసి కార్పోరేషన్ ఫైనాన్స్ సభ్యులుగా నందవరం టిడిపి మాజీ కన్వీన ర్ దేవెళ్ల వెంకటరాముడు, ( చిన్న రాముడు)ను నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం విడుదల అయిన ఉత్తర్వులలో కార్పోరేషన్ అధ్యక్షులుగా రెడ్డి అనంతకుమారి నియమితులు అయ్యారు ఈ జాభితాలో మరో 5 మంది సభ్యులను నియమిస్తూ జారీ అయిన ఉత్తర్వులలో నందవరంకు చెందిన చిన్న రాముడుకు చోటు లభించింది. దీంతో చిన రాముడు విలేఖర్లతో మాట్లాడుతూ బివి కుటుంబం తనపై పెట్టిన నమ్మకానికి కృతజ్ఞుడిని అన్నారు. తనకు మంచి గుర్తింపునిచ్చిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డికి దన్యవాదాలు తెలిపారు. బిసిల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ విషయం తెలుసుకున్న నందవరం టిడిపి కన్వీనర్ కాశీంవలి, నందవరం పిఏసిఎస్ చైర్మన్ దర్మపురం గోపాల్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కరణం సుధీర్ , నందవరం మండల తెదేపా నాయకులు రామకృష్ణారెడ్డి, సోమలగూడూరు వెంకటరామిరెడ్డి, నాగలదిన్నె మాజీ సర్పంచ్ డాక్టర్ ఈరన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# కంభళదహల్ గ్రామంలో త్రాగునీటి సమస్య జఠిలం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదహల్ గ్రామంలో రెండు మంచి నీటి బోర్లు కాలిపోవుడంతోతాగునీటి సమస్య జఠిలంగా మారిందని గ్రామస్తులుతెలిపారు. అలాగే మంచినీళ్లుత్రాగడానికి బిందె నీటిధర రు10నుండి15రూపాయలు చెల్లించి తాగునీటిని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు అంటున్నారు. ఇలా ఎంతకాలం నీటిని కొనుగోలు చేసి తాగాలని ముఖ్యంగా మహిళలు వాపోతున్నారు. చెడిపోయిన భోర్లకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు గ్రామ పంచాయతీ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శిలను అడిగితే తమ దగ్గర మంచి నీటి బోర్లు మరమ్మతులు చేయించడానికి డబ్బులు లేవని వారు సమాధానం ఇస్తున్నారని అంటున్నారు. వేసవి కాలం వచ్చిందంటేతమకు తాగడానికి గుక్కెడు మంచి నీళ్లు కూడా దొరకడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుతెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య ను పరిష్కారానికి ఏ ప్రజాప్రతినిధులు అధికారులుకాని ఏఒక్కరు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో అనేకహామీలు ఇచ్చి తమచేత ఓట్లు వేయించు కొని తీరాగెలిచిన తరువాత తమ గ్రామంపై కన్నెత్తి కూడా చూడడం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైన తమ గ్రామం నుంచి ఎన్నికైన ప్రజాప్రతి నిధులు స్పందించి తమకు తాగడానికి మంచినీళ్లు సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కూలిన మట్టి మిద్దెను పరిశీలించిన హౌసింగ్ ఏఈ



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గొడుగునూరు గ్రామంలోని చింతల పుష్పరాజ్ కూలినమట్టి మిద్దె హౌసింగ్ ఏఈ హౌసింగ్ డిఈవిజయ్‌బాబు,ఎంపీడీవోతాహెర్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఏఈ నవీన్ గురువారం పరిశీలించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గోడిగనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో చింతల పుష్పరాజుకు చెందిన మట్టి మీద పైకప్పు కూలిపోవడంతో హౌసింగ్ ఏఈ నవీన్ మరియు మండలం వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు స్పందించి తక్షణమే వారిని ఇల్లు ఖాళీ చేయించి..వారి దగ్గర నుంచి ఆధార్ కార్డులో సేకరించి ఉన్నత అధికారులకు నూతన గృహం మంజూరు కొరకు పంపించడం జరిగిందని వారు తెలిపారు.

# బాలికలు వైద్య.. విద్యలో రాణించాలి.. సీడీపీవో




**పగిడ్యాల మేజర్ న్యూస్ :** బాలికలు వైద్య విద్యరంగాల్లోరాణించాలని నందికొట్కూరు సిడిపివో మంగవల్లి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బాలికలకు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలకు సిడిపివోచేతుల మీదుగాబహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు లింగ అసమానతలు( విద్యా, పోషణ చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ,హింస మరియు బలవంతపు బాల్య వివాహాలు) తదితర వివక్షత పై అవగాహన కల్పించడం బాలికల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. బాలురు బాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్లు బొగ్గుల ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, పావని,పాఠశాలఉపాధ్యాయులు,అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ జనార్ధన్ మృతి



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని పగిడిరాయి గ్రామ మాజీ సర్పంచ్వైసీపీ నాయకులు జనార్ధన (50) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న జనార్ధన్ ఎన్ని ఆసుపత్రిలో చూపించిన పెరాలసిస్ నయం కాకపోవడంతో తీవ్రఅనారోగ్యానికి గురిఅయిన జనార్ధన్ ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు.మృతి చెందినజనార్ధన్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు కుటుంబాన్నిపరామర్శించిసంతాపం తెలిపారు.

# వీరప్పయ్య స్వామికి కార్తీక మాస ఆహ్వానం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణ సమీపంలోని శ్రీశ్రీశ్రీ వీరప్పయ్యస్వామి వారి నేల మఠం నందు జగద్గురు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రథమ పీఠం నందు కార్తీక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 22వ తేదీ నుండి నవంబరు 20వ తేదీ వరకు వీరప్పయ్య స్వామికి నిత్యాభిషేకాలు ఆకుపూజలు అర్చనలు నిర్వహించనున్నారు. వీరకాలికాంబాదేవికి కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. కార్తీక చివరి సోమవారంనాడు విశ్వకర్మ నాటక మండలి గుండంపాడు నాగరాజేశ్వరచారి వారిచే నాటక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మఠం శ్రీనివాసాచార్యులు, కార్యనిర్వహణ అధికారి బ్రహ్మానంద రెడ్డిలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామ సమీపంలో లారీ బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం ఉదయం 6ః45కు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే పెట్నికోట గ్రామం వైపుకు వెలుతున్న లారీ ఏపీ27టిజెడ్2142 డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ వెలుతూ అక్కదేవతల గుడి వద్ద ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ ఏపీ38కెఎ3205ను ఢీకొని అవుకు మండలం జూనుంతల గ్రామానికి చెందిన వడ్డే అనిల్ కుమార్ (25)కు తొడ వద్ద మరియు కుడి కాలు వద్ద రక్తగాయాలు కాగా అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయపడిన అనిల్ కుమార్ అన్న అయిన వడ్డె రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామ్మోహన్‌రావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు విద్యార్థి ఎంపిక



**గూడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి హాకీ పోటీలకి గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థి ఎంపిక. అయినట్లు ప్రధానోపాధ్యాయుడు నాజీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కర్నూలు డి ఎస్ ఏ స్టేడియం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా జట్టు అండర్ 17 బాలుర హాకీ జట్టు ఎంపిక పోటీలలో గూడూరు బాలుర హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విల్సన్ సంపత్ కుమార్ కడప జిల్లాలో జరగబోయే రాష్ట్రా స్థాయి హాకీ పోటీలకు ఎంపిక అయ్యారు అన్నారు. అలాగే కడపలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలో జిల్లా జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ పోటీలలో సత్తా చాటాలని పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,రమేష్, రవికుమార్ మరియు బాయ్స్ హాస్టల్ వార్డెన్ పి.వలి విద్యార్థిని అభినందించారు.

## రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



బంగి హర్ష వర్ధన్,



నల్ల మల అంబేద్కర్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లాకేంద్రంలోగురువారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో జరిగాయి. అందులో సత్యసాయి జిల్లా ఎపిఆర్జేసి కొడిగేనాహళ్ళి కాలేజీ లో ఇంటర్మీడియట్ చదువు తున్న కర్నూల్ జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని పెద్దకడుబూరు మండల కేంద్రానికి చెందిన నల్లమల అంబేద్కర్ 6కిలోమీటర్ల పరుగు పందెంలో 5వస్థానంలో నిలిచారు. అలాగే పెద్ద కడుబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి చెందినబంగిపక్కీరప్ప కుమార్డు బంగి హర్ష వర్ధన్ అనే విద్యార్థి 6కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచారు.పరుగు పందెంలో ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో ఎంపిక కావడంతో మండల ప్రజలు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ హస్టల్స్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ ఆకస్మిక తనిఖీ



విద్యార్థినితో మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్న్యూస్ :** ప్రభుత్వ బిసి, ఎస్సి, ఆనంద నిలయం హాస్టల్స్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బిసి, ఎస్సి, ఆనంద నిలయం హాస్టల్స్లో సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లల రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. సాయంత్రం వారికి అందించే స్నాక్స్ను విద్యార్థులతో కలిసి తిని విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది. అనంతరం విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కొరకు లీగల్ సర్వీసెస్ హెల్ప్లైన్ నం.15100 ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డా. రాయపాటి శ్రీనివాసులు, హాస్టల్స్ వార్డెన్స్ సులోచన, శైలజ, రజని పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

**:– కమీషనర్ విశ్వనాథ్**



డయల్ యువర్ ప్రోగ్రాంలో కమీషనర్, అధికారులు

**కర్నూలు (కెఎంసి), మేజర్న్యూస్ :** నగర ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో మొత్తం 36ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాధికారులు నమోదు చేసుకుని పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించారు. డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ఎంఈలు శేషసాయి, మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిసి వెంకట రమణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, వాజిద్, మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తహసీల్దార్ రాజేశ్వరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అకాల వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి అలాగే తహసీల్దార్ రాజేశ్వరి కోరారు. గురువారం రాజేశ్వరి మాట్లాడుతూ ఈశాన్య రుత పవనాల కారణంగా భారీ వర్షాలు కురియనున్నాయని వాతవరణ శాఖ ప్రకటించింది కావున రైతులు, ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గాజులదిన్నె ప్రాజెక్టు లో నీటి మట్టం 376.70 మీటర్లు ఉంది కావున జీడీపీ అధికారులు హంద్రీనదికి నీటి విడుదల చేస్తున్నారు. కావున పరివాహక గ్రామాలైన గాజులదిన్నె, ఐరన్బండ, నేరుడుప్పల, పిల్లిగుండ్ల, లింగందిన్నె, గంజహళ్లి, హెచ్ కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తప్పనూరు, ఒంటెడుదిన్నె, ఎర్రబాడు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు, మహిళలు, పిల్లలు నీటి పరివాహక ప్రాంతాలకు వెళ్లరాదన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పొలాలకువెళ్ల రాదని, నానిన మట్టి మిద్దేలలో నివాసం ఉండరాదన్నారు. అలాగే మహిళలు హంద్రీనదిలో బట్టలు ఉతికేందుకు, పిల్లలు ఈతకు వెళ్లరాదని తెలిపారు.

## ప్రారంభమైన కార్తీక మాస పూజలు

**-శివాలయాలకు పెరుగుతున్న భక్తులు**





**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** భక్తులకు ఎంతో పేదకరమైన కార్తీక మాసం బుధవారం నుంచి ప్రారంభం కావడంతో భక్తులు కార్తిక స్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న శివాలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. అనేకమంది మహిళలు తెల్లవారుజామునే కార్తీక స్నానం ఆచరించి దేవాలయానికి వెళ్ళి ప్రదక్షిణ చేయడం స్వామికి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పట్టణానికి సమీపంలో పట్టణ శివారులో ఉన్న కాశింతల క్షేత్రం కార్తీక మాసంలో భక్తులతో నిండిపోతుంది. కాసింతల క్షేత్రానికి పక్కనే వకుళా ఉండడంతో ఈ ఆలయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆళ్లగడ్డ పట్టణ ప్రజలే కాక సమీప ప్రాంతాలలోని ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తెల్లవారుజామునే కాసింతల క్షేత్రానికి మెట్ల దగ్గరే ఉన్న వకుళా నదిలో కార్తీక స్నాన మాచరించి కాసింతల క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్నారు. అనేకమంది కార్తీకమాసం ఆరంభం నుంచి పూర్తి అయ్యే వరకు స్నానాలు చేసి స్వామి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయానికి చిన్న పెద్ద తేడా అద మగ బేధం లేకుండా అందరూ వచ్చి కార్తీక స్నానాలు ఆచరించి పోయే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నుంచి కార్తీక మాసం ఆరంభం కావడంతో కాశింతల కార్తీక పూజలు ప్రారంభించారు. నేటి నుంచి కార్తీక అమావాస్య వరకు క్షేత్రంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే పట్టణంలోని అమృత రామలింగేశ్వర స్వామి ఆలయం పడకండ్ల సమీపంలో ఉన్న మార్కండేయ స్వామి ఆలయం భావనారాయణ స్వామి ఆలయం ఆలయాల్లో కూడా కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహిస్తుంటారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అనేక మంది భక్తులు ఉపవాసాలు ఆచరిస్తూ జాగారాలు కూడా నిర్వహిస్తుంటారు. కార్తీక మాసంలో కార్తీక స్నానాలు ఆచరించి స్వామివారిని సేవించి పూజలు నిర్వహించడం ఎంతో పుణ్య ప్రదమని భక్తులు భావిస్తుంటారు. కార్తీక మాసంలో ఆలయం సమీపంలో ఉన్న కోనేరు చెరువులు, నదులలో స్నానాలు ఆచరించి పూజలు నిర్వహించడం శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని పురాణాలు సైతం ఘోషిస్తున్నాయి. అయితే వయస్సు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు స్నానం ఆచరించాలని పండితులు పేర్కొంటున్నారు. కాగా కార్తీక మాసం ఆరంభం కావడంతో శివాలయాలు భక్తుల రాక కోసం ముస్తాబవుతున్నాయి. అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను రద్దు చేయాలి

**- వైసీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**
**- మాజీ ఎమ్మెల్యే**



సంతకాల సేకరణ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయకూడదని కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక ఇందిరానగర్, ఆర్టీసి బస్టాండు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్రెడ్డి, ఎమ్మెల్సి మధుసూదన్లు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సంతకాల సేకరన ప్రతి వార్డులో, ప్రతి వార్డులో జరుగుతుందన్నారు. పేదలకు విద్య, వైద్యాన్ని దూరం చేయాలనే కుట్రతో ఈ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకొందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్రెడ్డి గతంలో పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని పేదలకు ఏది చేస్తే మంచి జరుగుతుందని ఆలోచించి మెడికల్ కాలేజీల ద్వారా ఎంతోమందికి మెడిసిన్ చదవాలనుకునే వారికి ఉచితంగా అందించడమే లక్ష్యమన్నారు. విద్య పూర్తయిన వారికి ఉద్యోగాలు రావాలనే సంకల్పంతోనే పేదలకు ఉచిత వైద్యం అందించాలనే జగన్రెడ్డి ఆశయమన్నారు.ప్రభుత్వం ద్వారా మెడికల్ కాలేజీలను నడపాలని నిర్ణయించి కాలేజీలను నిర్మించడం జరుగుతుందన్నారు. దాదాపు 70శాతం పనులు ముగియగానే ఎన్నికల కోడ్ రావడం జరిగిందన్నారు. అందులో 17 కాలేజీలనుకూడ దాదాపు 5 కాలేజీలు ప్రారంభించారు. ప్రజలు ఇతర పార్టీలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు తీరు మారడం లేదన్నారు. ఆదోనికి గత వైఎస్సార్సిపి ప్రభుత్వంలో బైపాస్రోడ్డు, మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు, 100 పడకల ఆసుపత్రి, మాత శిశువు ఆసుపత్రి, 10వేల ఇళ్ల పట్టాలు మా ప్రభుత్వంలో తీసుకురావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలైనా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు దేవా, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్రెడ్డి, టౌన్ వైస్ప్రెసిడెంట్ నాయకులు ఉప్పరి నారాయణ, చంద్రశేకర్, నాగరాజు, తాయన్న, బాబా, గంగాధర్, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, రాజేశ్వర్రెడ్డి, ఆశోక్, వీరాంజి,రంగస్వామి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పంపిణీకి నోచుకోని కోడిగుడ్లు

**రోడ్లపాలైన కోడిగుడ్లు..**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం గుడ్లను సరఫరా చేస్తుంది. అయితే ఇందుకు విరుద్ధంగా చాగలమరిలోని మండల విద్యాధికారి కార్యాలయం కు కూత వేసే దూరంలో ఓ ఆలయం పక్కన చెత్త బుట్ట సమీపంలో వందలాది గుడ్లు పడేయడం చూపరులు సైతం చర్చించు కోవాల్సి వచ్చింది. వివరాల్లోకెళ్తే చాగలమర్రిలోని గాంధీ సెంటర్ సమీపంలో అమ్మవారి శాల ఆలయం సమీపంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ప్రధాన స్కూల్లో లేక ఇతర ఏ స్కూల్ అయినా విద్యార్థులకు రోజు పంపిణీ చేసే గుడ్లు పంపిణీ చేయకుండా వందలాది గుడ్లతోఅట్టలు అక్కడ పడేయడం శోచనీయం, మండల విద్యాధికారి కార్యాలయం కూత వేదుక దూరంలోనే ఉండడం గమనార్హం ఓ పాఠశాలలో గురువారం మెనులో భాగంగా ఉడికించిన గుడ్లును 7, 8,9,10 తరగతులకు పంపిణీ చేయకుండా 6 ఇంటర్మీడియట్ తరగతులకు మాత్రమే పంపిణీ చేయడం జరిగింది. స్కూల్ పక్కన పడేసిన గుడ్లు చెడు వాసనతో రావడం పడేశారా లేక విద్యార్థులకు పంపిణీ పడేశారా అనేది కొసమెరుపు..

## మద్యం నాణ్యత తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం షాపులు, బార్లు వివిధ లైసెన్సుల ద్వారా అమ్ముతున్న మద్యం నాణ్యతను వినియోగదారులు తెలుసుకోవడానికి ఏపి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి తెలుసుకోవచ్చని ఎక్సైజ్ సిఐ చంద్రహాస్ తెలిపారు. అందులో భాగంగా గురువారం మద్యం షాపులకు వచ్చే కన్జ్యూమర్ లాగిన్ అయ్యే విధానం గురించి తెలిపే పోస్టర్లను షాపుల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 134 షాపుల్లో ప్రతి షాపు, బార్, లిక్కర్ అమ్మే ఇతర లైసెన్స్ ప్రదేశాల వద్ద ఏపి సురక్ష యాప్ను మొబైల్లో డౌన్లోడ్ చేసే విధానం, తద్వారా హీల్పై ఉన్న క్యూఆర్ కోడ్ని స్కానింగ్ చేయడం ద్వారా మద్యం నాణ్యతను సాధికారికంగా పరిశీలించి తెలుసుకోవచ్చన్నారు. మద్యం సీసా మూతపై గల క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ప్రభుత్వ డిపో ద్వారా జారీ చేయబడిన మద్యం అని నిర్ధారించుకునే సౌలభ్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, సహాయ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ నవీన్, రహేనా, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వవైద్య కళాశాలలను రక్షించుకుందాం..

**★కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగిద్దాం**
**★రచ్చబండ కార్యక్రమంలో బుట్టారేణుక**



సంతకాలు చేస్తున్న బుట్టా దంపతులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరంచేసే కూటమి పాలన చర్యలను రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నం అయ్యిందని , ఇందుకు వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల తరుపున నిలబడుతున్న నేపద్యంలో కూటమి పాలనకు కనువిప్పు కలిగించే కార్యక్రమాలకు శ్రీకారం చుడదాం అంటూ కర్నూలు పార్లమెంట్ మాజీ సభ్యులు , ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక పిలుపునిచ్చారు. గురువారం వైకాపా పార్టీ కార్యలయం ఆవరణలో జగనన్న పిలుపుమేరకు రచ్చబండ, కోటి సంతకాల కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది కేవలం కోటి సంతకాల కార్యక్రమం కాదు పేద, బలహీన వర్గాలకు వైద్యవిద్యను సాదించుకునే ఉద్యమ కార్యచరణ అన్నారు. కూటమి పాలకులు జగనన్న సాదించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి ధనార్జనకు దారులు వేసుకునే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న పాలనలో 17 వైద్య కళాశాలలనుసాదించి అందులో 5 కళాశాలలను పూర్తి చేసిన విషయం తెలియజేశారు. అదే కళాశాలల్లో 60 పిజి సీట్లు వచ్చిన విషయం గుర్తు చేశారు.పేదలకు అందించే వసతుల్లో విద్య, వైద్యం అనే రంగాలు లాభాల కోసం కాదు ఇది పేదల హక్కుగా బావించి ప్రజాచైతన్య జాగృతి యాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో పేద విద్యార్థులు, యువత కలిసికట్లుగా



రచ్చబండ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుంటున్న బుట్టా

ఉద్యమించాలని సూచించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరణకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రచ్చబండ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ సంతకాల పత్రాలను గవర్నర్‌కు అందించి కూటమి పాలన చేసే మోసాలను ఎండగదాం అన్నారు. 29వ వార్డులో రచ్చబండ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని , అక్కడ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బుట్టా శివనీలకంతప్ప, బిఆర్ బసిరెడ్డి, కెఆర్ మురారి రెడ్డి, డి నజీర్ అహమ్మద్, నాగేశప్ప, బందేనవాజ్, కృష్ణారెడ్డి, విరుపాక్షిరెడ్డి, సునీల్, పాల శ్రీనివాసరెడ్డి, కోడికొండ నరసింహులు, లతారెడ్డి, అంపమ్మ, రాజారత్నం, మీసాల నీలకంఠ సోమలగూడూరు వెంకటేశ్వరరెడ్డి, పామయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శివారెడ్డిగౌడును పరమార్శించిన బుట్టా దంపతులు.. :** నందవరం వైకాపా మండల కన్వినర్ జె . శివారెడ్డిగౌడు ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలు తగిలిన నేపద్యంలో ఆయన్ను వైకాపా ఎమ్మిగనూరు కన్వినర్ బుట్టారేణేక దపంతులు గురువారం పరమార్శించారు. ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలన్నారు. వారి వెంట నజీర్ అహమ్మద్, బసిరెడ్డి, విరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం ముళ్ల పొదల్లో..!!

**-ముళ్ల పొదలు, అపరిశుభ్ర వాతావరణంలో అంగన్‌వాడీ**
**-అంగన్‌వాడీ సెంటర్ పురుషుల మరుగుదొడ్లకు నిలయం**



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని అంగన్వాడిసెంటర్ 3అసంపూర్తిగా ముళ్ళ పొదలలో దాదాపుగా మూడు సంవత్సరముల నుండి నిలిచిపోయినది గత వైసిపి పాలకులు నిర్లక్ష్యం వల్ల అప్పట్లో నిధులు మంజూరు కాక నిలిచిపోయినది. ఈ అంగన్వాడి సెంటర్ పూర్తికాక అద్దె భవనంలోనే పాడుబడ్డ ఇళ్ల మధ్యల ఉన్నది. పిల్లలు సెంటర్ కు వెళ్లాలంటే మురికి కూపం లోనే వెళ్లాలని పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు అసహనం వ్యక్తం చేశారు. మిడుతూర్ బిసి కాలనీ సెంటర్లో వర్షం పడితే సెంటర్లోకి నీరు వస్తాయని అక్కడ కాలనీవాసులు తెలిపారు.చిన్న పిల్లల చదువునభ్యసించే అంగన్‌వాడీ ప్రీ ప్రైమరీ పాఠశాల అసంపూర్తిగా ఉండడంతో అద్దె భవనాలలో కాలం వెళ్లబుచ్చుతున్నారు అద్దె భవనాలకువద్ద రక్షణ కరువైంది. అంగన్‌వాడీ కేంద్రాలు పలు చోట్ల అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నాయి. మండలంలో 43 సెంటర్లు ఉండగా సొంత భవనాలు 20 స్కూల్ బిల్డింగ్స్ లో రెండు,21 అద్దె ఇల్లలో సెంటర్లు ఏర్పాటు చేసుకున్నారు చింతలపల్లి, తలముడిపి శిధిలావస్థలో భవనములు ఉన్నాయి. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఈ పరిస్థితి ఉంది. అయినా జిల్లా ఉన్నతాధికారులు, ఐసీడీఎస్ అధికారులు చూసిచూడనట్లే వ్యవహరిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మిడుతూరు 3 వద్ద ముళ్లపొదలు పెరిగిపోవటంతో అపరిశుభ్రత ఉండి.అక్కడి ఎస్సీ కాలనీవాసులు బహిరంగ మలవిసర్జన కు వినియోగించుకుంటున్నారు అంగన్‌వాడీ కేంద్రం ఎదుట అంతా ముళ్ల పొదలలో కురుకపోయింది అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను అదికారులు పరిశీలించాలని, అసంపూర్తిగా ఉన్న భవనాలకు నిధులు మంజూరు చేసి కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా అద్దె ఇల్ల నుంచి సొంత భవనాలకు మార్చాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మందుబాబులు వీరంగంపై ఫిర్యాదు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి. బెలగల్ మండల పరిధిలోని బురాన్ దొడ్డీ గ్రామంలోని జగన్న కాలనీలో మందు బాబులు వీరంగం సృష్టింస్తున్నారని లబ్ధిదారులు గురువారం ఎంపీడీఓ కు ఫిర్యాదు చేశారు.బూరాన్ దొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు పక్క గృహాలు ఇవ్వాలనే ఉద్దేశంతో గత వైసిపి ప్రభుత్వం స్థలాలు కేటాయించి గృహాలు మంజూరు చేసింది.జగనన్న లేఅవుట్ బూరాన్ దొడ్డి, బ్యాతొలి గ్రామాల మధ్య స్థలాలు కేటాయించారు.కేటాయించిన స్థలాలో 20కీపైగా స్లాబ్ లేవల్ ఇంటి నిర్మాణలు పూర్తి కాగా,15కు పైగా నిర్మాణాలు పూర్తై ఓపెనింగ్ కీ సిద్ధంగా ఉన్నాయాన్నారు.బ్యాతోలి గ్రామానికి అతి చేరువలో ఉన్న కారణంగా మందు బాబులకు స్థావరలుగా అడ్డగా మార్చుకున్నారని, మద్యం సేవించి కాలీ సీసాలను ఎక్కడ పడితే అక్కడ ఇంటిలోపల, ఆరుబయట,మెట్ల దగ్గర విచక్షణ లేకుండా పగులగొట్టి, డోర్లను,కిటికలను సీసాలతో ధ్వంసం చేస్తున్నారు. ఇలా మందు బాబులకు అడ్డగా మారడానికి ప్రధాన కారణం విద్యుత్ సౌకర్యం లేకపోవడమే అనీ తెలిపారు.మందు బాబులు ఆగడాలను పలుమార్లు పోలీసు వారికి, హౌసింగ్,మండల అధికారులకు తెలిపామని,కానీ మందు బాబులు ఆగడాలు ఆగడం లేదనీ ఇప్పటికైనా మందు బాబులు ఆగడాలు అరికట్టి వారిపై చర్యలు తీసుకోని ఎంపిడిఓ రాణెమ్మ కు తెలుపగా చేయగా వెంటనే స్పందించిన ఎంపిడిఓ సంబంధిత అధికారులతో చారవాణి ద్వారా మాట్లాడి కాలనీలో విద్యుత్,త్రాగునీరు వంటి సౌకర్యాలు వెంటనే కల్పించాలని, ప్రజా ప్రతినిదులుతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా మందు బాబులపై చర్యలు తీసుకునే విధంగా పోలీసు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎంపిడిఓ రాణెమ్మ లబ్ధిదారులకు తెలిపారు.ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుమంత్, చంద్రకళ, ఖాజాబీ, మిన్నల, హరి,సత్యమ్మ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన అవసరం




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎమ్మిగానూరు లోజడ్.పి.హెచ్.ఎస్ వివర్స్ కాలనీ పాఠశాలలో హెచ్ఎం నాగభూషణా రెడ్డి ఒకేషనల్ ట్రైనర్ సివి శ్రీ హరి పేర్కొన్నారు. గురువారం 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా కలుగొట్ల రోడ్డులోని అమరావతి ఆయిల్ మిల్స్ లో వివిధ నూనెల గురించి వివరించి అలాగే ప్యాకింగ్ కి సంబంధించి ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈరన్న ఒకేషనల్ ట్రైనర్లు వంశీ, వెంకటలక్ష్మి పి ఈ టి శ్యామ్ సుందర్ ఇతరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైల దేవస్థానానికి రూ.2 లక్షల విరాళాలు





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ పథకానికి గురువారం భక్తులు విరాళాలను సమర్పించారు.హైదరాబాద్కు చెందిన సోమదత్తవర్మ రూ.1,01,116,మదనపల్లికి చెందిన ధనుంజయ రూ.1,00,001 విరాళాన్ని పర్యవేక్షకులు అయ్య న్నకు అందజేశారు.దాతలను శేష వస్త్రం,లడ్డూ ప్రసాదం, చిత్రపటంతో సత్కరించారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎస్ఎంకెవి విద్యార్థులు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విద్యానగర్ ఎస్ఎంకెవి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి భాస్కేట్ బాల్‌లో శ్రీవాణిబాయి, జానకిలు, హాకీలో వాసంతి అనే విద్యార్థినీలు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, పిడి కవి రాజు, ఉపాధ్యాయులు జగదీష్, వీరేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వృక్షసంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత



కార్యక్రమంలో విద్యార్థులు, స్ఫూర్తి సభ్యులు, ఉపాధ్యాయులు

**డోన్, మేజర్‌న్యూస్ః** వృక్ష సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరం భాద్యతగా తీసుకోవాల ని, రాబోయే తరాల కోసం వృక్షాలను మనం ఇప్పటి నుండే సంరక్షించుకోవడం ఎంతో అవసరమని స్ఫూర్తిసేవా సమితి సభ్యులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు రంగనాథ్‌లు అన్నారు. మండల పరిధిలోని వెంకటనాయునిపల్లె ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రంగనాథ్ కుమార్తె హస్విత పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ మోడల్ స్కూల్ ఆవరణం నందు విద్యార్థుల చేత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రంగనాథ్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరుతూ నా కుమార్తె పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగిం దని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు ఈ వర్షకాలంలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సంస్థ అధ్యక్షులు స్ఫూర్తి మధు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఖలీల్, సిబ్బంది, మెహతాజ్ షోరూం జహంగీర్, స్ఫూర్తి సభ్యులు వెంకటేష్, శివయ్య, సునీల్, ఆర్టీసి డ్రైవర్లు హరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు పక్కనే విద్యుత్ నిర్మాణాలు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలంలో విద్యుత్ అధికారులు రోడ్డుకు పక్కనే నిర్మాణాలు చేపట్టారు. ఇలా రోడ్డు పక్కనే నిర్మాణాలు రేపటి అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయి.మండల ప్రధాన రహదారి కావడం తొందరలోనే రోడ్డు పనులు ప్రారంభం కనుండగా రొడ్డుకుపక్కనే విద్యుత్ నిర్మాణాలు చెప్పటడం రేపటికి మరల తొలగించే అవకాశం లేకపోలేదు.ఇది విద్యుత్ అధికారులు తెలియదా.? ఇలా ముందస్తూ లేని ఆలోచన వల్ల ప్రజా ధనం వృథా అవుతుందన్ని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలు ఎంపీడీఓ కార్యాలయం ముందు,బస్టాండ్ ప్రాంగణంకు ఏదురుగా చెబడుతున్నారు.ఇప్పటికైనావిద్యుత్ అధికారులు నిర్మాణాలు చేపట్టే ముందు పునరాలోచన చేయాలని జనం రద్దీగా ఉండే ప్రాంతంలో కాకుండా విశాల స్థలంలో విద్యుత్ నిర్మాణాలు చేపట్టాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం | 24 అక్టోబరు 2025

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే.నాగేంద్రప్ప**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా 'రండి..టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం గురువారం నంద్యాల జిల్లా గ్రామ పంచాయతి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్రప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్ప మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ ఆగస్టు 5న ప్రారంభించిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నదన్నారు. గత ప్రభుత్వాలు ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోగా, సమస్యలు చెబితే వారిని ద్రోహులుగా ముద్రవేశాయని విమర్శించారు. ఇప్పుడు ఏడాది దాటినా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులపై సుమారు 35 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఖాళీ ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తే, ప్రభుత్వం బకాయిలు తీర్చడమే కాక ఉద్యోగులకు గృహ కల నెరవేరుతుందని సూచించారు. జిల్లా కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ చర్చలు ప్రభుత్వాన్ని వ్యతిరేకించే ఉద్దేశంతో కాకుండా, సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలనే లక్ష్యంతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు నాలుగేళ్లుగా రిటైర్మెంట్ ప్రయోజనాలు పొందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వంవెంటనే చర్యలుతీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు నరేంద్ర, సహాధ్యక్షుడు జమాలయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి రాజశేఖర్, సభ్యులు రాజశేఖర్, సతీష్‌కుమార్ రెడ్డి, ఆరిఫ్, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# జాబ్‌మేళాకు విశేష స్పందన




ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

**బనగానపల్లెరూరల్ మేజర్,న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో గురువారంనాడు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. లలిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. గౌస్, మరియు ఉమామహేశ్వర రెడ్డి పాల్గొన్నా రు. ఈ జాబ్ మేళాలలో 10 ప్రవేటు కంపెనీలు హ్యాపీ మైండ్ ఇండియా లిమిటెడ్, ఆప్టింగ్ సైటన్, విజయ్ ఇండియా, టాటా ఎలక్ట్రానిక్స్, హిటీరో ల్యాబ్, ఎస్.బి.ఐ లైఫ్, యంగ్ ఇండియా, పుష్కల ఆగ్రోటెక్, డైకిన్ ఇండియా మరియు జి.ఆర్ ప్రవేటు లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 345మంది అభ్యర్థులు హాజరు కాగా 158మంది ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మహిమాన్వితుడు..శ్రీబ్రహ్మగుండేశ్వరుడు

**కోరిన కోర్కెలు తీర్చేవారు శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహ్మగుండేశ్వరస్వామి శ్రీ బ్రహ్మగుండ క్షేత్ర మహత్యం..**



బ్రహ్మగుండ క్షేత్రం

**వెల్దుర్తి,వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో బ్రహ్మగుండ పురాతన క్షేత్రం, అనేక మహిమలు గల క్షేత్రం. వెల్దుర్తి మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంది. ఇక్కడ కామేశ్వరిసహిత బ్రహ్మేశ్వరుడు కొలువై ఉన్నాడు. ఎంతో మహిమాన్విత ప్రాంతంగా బ్రహ్మగుండాన్ని పురాణాలు వివరిస్తున్నాయి. ఈ క్షేత్రమహిమలు విన్నవారికి పుణ్యం లభించునని పురాణాలు చెబుతున్నాయి. బ్రహ్మగుండ క్షేత్రం మహిమలు ఎందరో మునులు, ఋషులు పరమేశ్వరున్ని సేవ కోసం ఇక్కడికి వచ్చినట్లు పూర్వీకుల కథనం. అలాగే లలిత సాహిత్యంలో కూడా ఇందుకు ఆధారాలు కనబడుతున్నాయి. చెమికుల చెన్నారెడ్డి అనే కవి 1935లో బ్రహ్మగుండ క్షేత్ర మహిమను కావ్యంగా రచించారు. వాటి ద్వారా బ్రహ్మగుండ క్షేత్రం అద్భుత మహిమలు గలదిగా తెలుస్తుంది. ఈ క్షేత్ర దర్శనంతో పూర్వజన్మలో కానీ, ఈ జన్మలోగానీ తెలిసి చేసినవి, తెలియక చేసిన మన పాపాలు ఏమైనా పటాపంచలు అవుతాయనే గొప్ప సత్యం, దైవలీలలు చాలా ఉన్నాయి. అంతేకాదు దశరథ మహారాజుకు అక్కడ కలిగిన శాపం కూడా తర్వాతి కాలంలో శుభమైనదట. పాండవుల్లో ఒకడైన అర్జునుడికి, సుభద్రకు పుట్టినవాడు అభిమన్యుడు. ఆ అభిమన్యు మనుమడు పరీక్షిత్తు మహారాజు, అంటే పాండవుల ముని మనవడు అతని కుమారుడు జయమేజయ మహారాజు. అది కలియుగం ప్రారంభమౌతున్న రోజులు. పరీక్షిత్ మహారాజు ఒకరోజు బయటకు వెళ్ళాడు. వేటాడడంలో అలసిపోయి ఒక ముని ఆశ్రమానికి వచ్చాడు. అది శ్రామికుడు అనే ముని ఆశ్రమం. ముని ధ్యానం చేసుకుంటూ కనిపించాడు. రాజు తనకు దాహంగా ఉందని మహర్షిని అడిగాడు. ధ్యానంలో ఉన్న శమీక మహర్షికి రాజు మాటలు వినబడలేదు. ఎంతకూ వినిపించకపోచేసరికి పరీక్షిత్ మహారాజుకు కోపం వచ్చింది. విసుగుతో అక్కడ పడి ఉన్న ఒక పామును ధ్యానం చేస్తున్న మునిమీద వేసి వెళ్ళిపోయాడు. శమీక మహర్షి కుమారుడు శృంగి అది తెలిసి కోపంతో ఊడిపోయాడు. తక్షణమే పాముకాటుతో ఏడు రోజుల్లో మరణిస్తావంటూ పరిక్షీత్ మహారాజుకు శాపం ఇచ్చాడు. ఎలా అని విచారపడి, కొడుకును మందలించాడు. పరీక్షిత్ మహారాజు చాలా గొప్పవాడని, అది విధివశాత్తూ జరిగినదే తప్పా మరొకటి కాదని పరిక్షిత్ మహారాజు శాప విషయాన్ని తెలియజేశాడు. ముని శాపానికి పరీక్షిత్ మహారాజు దుఖించాడు. వెంటనే తేరుకొని మునుల సలహా అడిగాడు. గంగానది తీరాన పాము బారిన పడకుండా, ఒంటిస్తంభం మేడలో ఉండసాగాడు. సరిగ్గా ఏడు రోజులకు ఒక క్రమిలా పండులో ప్రవేశించి పరీక్షిత్ మహారాజు వద్దకు చేరాడు. తరువాత మహా విషసర్పంలా మారి, పరీక్షిత్ మహారాజును కాటు వేశాడు. అలా తక్షకుడి కాటు చేత రాజు మరణించాడు. తన తండ్రి ఇలా దారుణంగా పాముకాటుకు గురైన సంగతి తెలుసుకున్నాడు జనమేజయ మహారాజు. అక్కడితో భూమి మీద ఉన్న పాములను చంపివేయాలని పంతం పట్టాడు. సర్పయాగం చేశాడు. ఆయాగంలో లక్షల పాములు వచ్చి అగ్నిగుణంలో పడి మరణించాయి. ఇంతా మహాభాతరంలో చెప్పిన కథనం. సర్పదోషం వలన ఆయనకు కుష్టువ్యాధి వచ్చింది. ఇందుకు పరిహారంలో భాగంగా వేద మూర్తుల ఆజ్ఞచే 108 శివలింగాలను పవిత్రమైన చోట్లలో ప్రతిష్టించడానికి సర్వం సిద్ధం చేశారు. ఇలా చేస్తే సర్పదోషం పోతుందని ఋషుల వాక్కు.



క్షేత్రంలో కొలువైన స్వామివారు

అలా ఈ క్షేత్రానికి బ్రహ్మగుండం క్షేత్రంగా చాలా ప్రసిద్ధిలోకి వచ్చింది. కలియుగ ప్రారంభంలో జరిగిన ఈ పురాణం ఆధారంగా ఈ క్షేత్రం కలియుగ ప్రారంభంలోనే వెలసిన క్షేత్రంగా భావిస్తారు. ఇక్కడి స్వామి మహిమలు అశేషం. అందుకే నేటికి భక్తులు ఈ ఆలయానికి విశేషంగా తరలివస్తారు. ఇక్కడి కొలను దేవతలు క్రీడా సరస్సు. ధర్మాంగదుడు అనే రాజు పరమదైవ భక్తుడు. కానీ అతనికి సంతానం లేదు. అతని భార్యతో మహాసాధ్వి, సంతానం కోసం ఎన్నో పూజలు చేశారు. పుణ్యక్షేత్రాలు తిరిగారు. కొన్నాళ్ళకు దేవుని వరాన ఇల్లాలు గర్భవతి అయింది. అదేంటో పాపం చివరకు ఆమె కడుపున పాము జన్మించింది. తలరాత తప్పించుకోవడం ఎవ్వరితో కాదని పుట్టిన పాములు చూసి విపరీతంగా ఏడ్చింది. తండ్రి దుర్మాంగదుడు చింతిస్తూనే నాగుపాము అయినంత మాత్రాన తల్లిదండ్రులు సంతానాన్ని చంపుకుంటారా, కడుపున పుట్టిన తరువాత ఏదైనా సంతానం కాకుండా పోతుందా అని ఎవ్వరికి తెలియకుండా పామును కుమారునిగా పెంచసాగారు. ఇద్దరు ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నారు. ఇది ఇలా ఉండగా ఒకనాడు ఆ రాజ్యానికి ఒక సన్యాసి వచ్చాడు. అతడు చాలా జ్ఞాని అంటే భూత భవిష్యత్తు వర్తమానాలను దర్శించగలరు. ధర్మాంగంలోని సన్యాసి చూశాడు. అతని గొప్పతనాన్ని గ్రహించాడు. అతని సంతానాన్ని గూర్చి ఆయనతో చెప్పసాగాడు. అలా కడుపున పాము పుట్టిందని, ఈ విపరీతమేమిటో చెప్పమని కోరాడు. సన్యాసి రాజా ఆ పాము రూపంగా ఉన్న నీబిడ్డ మహపురుషుడిగా మారగలడు చింతించవద్దని ఆశీర్వదించారు. కొన్నేళ్ళ తరువాత రాజు పెళ్ళికి వచ్చిన తన కుమారుడికి ఒక ఉత్తమురాలికితో పెళ్ళి జరిపించాడు. ఆమె పేరు సత్యవతి. పూర్వం కత్తికి తలంబ్రాలు పోసే వారని అంటారు కదా అలా చేసి రహస్యం బయటపడకుండా జాగ్రత్త పడ్డారు. పెళ్ళి అయ్యాక ఈ విషయం తెలిసి సత్యవతి ఏడ్చింది. అత్తమామలు ఆమెకు సర్దిచెప్పారు. మహ గుణవంతుడైన యువకుడిగా మారుతాడని అత్తమామలు తెలిపారు. ఇవన్నీ విన్న సత్యవతి ఒక నిర్ణయానికి వచ్చి ఒక పెట్టెలో మెత్తని గుడ్డపరిచి అందులో భర్త రూపములో ఉన్న పామును పెట్టింది. పెట్టె తలకెత్తుకొని ఎంతమంది చెప్పినా వినకుండా సత్యవతి పాము రూపంలో ఉన్న భర్తను చూసుకుంటూ ఎంతో దుఖించింది. తలరాతకు దైవాన్ని తిట్టింది. ఎక్కడికి వెళ్ళినా ఆమెను చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. సత్యవతి రాజ్యంలోని అన్ని గుళ్ళు తిరిగింది. గోపురాలు చుట్టింది. అన్ని తీర్థాలలో స్నానాలు చేసింది. పవిత్ర తీర్థాలలో తనతోపాటు మునిగింది. అందరి దేవుళ్ళను మొక్కింది. ఒక బ్రహ్మగుండం తప్ప ఆమె అన్ని క్షేత్రం అంటూ గాని, మునగనీ తీర్థంగాని లేదంటే ఆశ్చర్యం లేదు. అన్ని క్షేత్రాలకు ఉత్తమురాలు కాలినడకనే నడిచింది. అయితే ఏ అడవి ముందు గాని, ఆటవికులు గాని భూత ప్రేత పిశాచాలు గానీ ఆమె దగ్గరకు రాలేదు. అలా నెత్తిన భర్తను పెట్టుకొని ఆ మహాతల్లి తదేకనిష్టతో నడిచి బ్రహ్మగుండం పుణ్యక్షేత్రానికి రాగానే ఆమె మనస్సు కుదటపడింది. సత్యవతికి కొన్ని శుభశకునాలు అగుపించాయి. ఈ బ్రహ్మగుండ క్షేత్రంలో అంతే ఈ పుణ్యక్షేత్రంలో ఏదో మహిమ ఉందని సత్యవతి పెట్టలో పాము రూపంలో ఉన్న భర్తకు చెప్పింది. ఈ కోనేరులో మునిగి ఆ తరువాత ఇక్కడ వెలసిన పరమశివుడిని ప్రార్థిద్దాం అంది. మాటలు చెబుతున్నంతలోనే ఆమెకు శాంతం అనిపించింది. సత్యవతి తలపై ఉన్న పెట్టెను ఒడ్డున పెట్టి, అలయానికి సమీపంలో ఉన్న కోనేరు దగ్గరికి వచ్చి తండ్రి పరమశివా ఏమిటయ్యా నాకు ఇంత కష్టం. తల్లి జగన్మాత పార్వతీ దేవి మీరు తప్ప కష్టాన్ని తీర్చేవారు ఎవ్వరూలేరు. నా భర్తను శాప విముక్తిని చేయ్యయా, లోకంలో మాలాంటి వాళ్ళ కష్టాలు తీర్చే దాతలు, దైవాలు మీరు గాక ఇంకెవ్వరులేరు. నా భర్తను శాప విముక్తిని చేయ్యమ్మా, లోకంలో మాలాంటి వాళ్ళ కష్టాలు తీర్చే దాతలు, దైవాలు మీరుగాక ఇంకెవ్వరూలేరంటూ కన్నీళ్ళతో ప్రార్థిస్తూ ఆ పుష్కరిణి నీళ్ళలోకి దిగింది. నీళ్ళు ఎంతో చల్లగా ఉన్నాయి. సత్యవతి ఆశ్చర్యపోయింది. తిరిగి తిరిగి 108 దివ్య కోనేటిలో స్నానమాడారు కానీ ఎక్కడా నా మనస్సు ఇంకా చల్లబడలేదు కారణం ఏమిటి, అని ఆలోచించింది. ఇంతలో ఆమె ఎడమ కన్ను శుభ సూచికంగా అదిరింది. మహాసాధ్వి సత్యవతి కోనేటిలో స్నానం చేసింది. ఆ తరువాత భర్తను అంటే పామును కూడా చేర్చి కోనేటి నీళ్ళో ముంచింది. మూడుసార్లు బ్రహ్మగుండేశ్వరా, బ్రహ్మగుండేశ్వరా, బ్రహ్మగుండేశ్వరా అంటూ భక్తిగా ఆమె పాముతో పాటు మునిగి పైకి లేచింది. అద్భుతం ఆమె చేతిలో ఉన్న పాము ఒక అందమైన నవయువకుడి రూపంలో ఉన్న పురుషుడిగా మారిపోయింది. ఇంకేముంది పరమాత్సర్యం, పరమానందం ఆ ఇల్లాలు బ్రహ్మగుండేశ్వరుని కరుణకు మనస్సులోనే వెయ్యి దండాలు పెట్టింది. యువకుడు నల్లని వెంట్రుకలు, తెల్లని చంద్రబింబం లాంటి ముఖం, విశాలమైన కళ్ళు బాగా ప్రకాశవంతంగా మిసమిసలాడుతున్న శరీరాకృతితో అందంగా కోనేరు మధ్యలో నిలబడ్డాడు. ఆ పురుషుని చూడగానే సత్యవతి ఆనందానికి అవధులు లేవు. ఎంత అద్భుతం కదా. అతనే కదా నా భర్త, పదేపదే చూసుకొని మురిసిపోయింది. సత్యవంతున్ని దక్కించుకున్న సావిత్రిగా పరమ ప్రేమతో భర్తను చూసుకుంది. ఆ ఇల్లాలు భర్తతో కలిసి పరుగున వెళ్ళి అక్కడ ఉన్న పరమ మహేశ్వరుడైన బ్రహ్మగుండేశ్వరునికి సాష్టాంగ నమస్కారంతో మొక్కింది. తన ఆవేదనంతా స్వామి వారికి చెప్పుకుంది. తండ్రి సాంబశివా ఇన్ని క్షేత్రాలలోనూ ఇది గొప్ప క్షేత్రం కనుకనే కదా నా భర్త శాపం విముక్తి ఇక్కడ కలిగినది. నీవేనయ్యా దయామూర్తి అప్పుడే సప్తరుషులు ఈమె ముందు నిలబడ్డారు. సత్యవతి దంపతులు వారికి నమస్కరించారు. శుభమంటూ దీవించారు. అప్పుడు సప్తఋషులు ఇలా అన్నారు. అమ్మా పూర్వం ఒక ముని కన్యసర్వ గుణ సంపన్నుడైనా ఒక బ్ర హ్మచారిని చూసి ఇష్టపడింది. పెళ్ళాడమని కోరింది. అప్పుడు ఆమెను ఇష్టపడ్డట్టే కనిపించాడు కాని ఎందుకో పెళ్ళికి మాత్రం అంగీకరించక కాలం వెళ్ళబుచ్చసాగాడు. దాంతో ఆమె కోపంతో అతన్ని శపించింది. నన్ను అనవసరంగా శపించావు కాబట్టి ఇందుకు ప్రతిగా నీవు కూడా మరుజన్మలో నా వెంటే ఉంటావు, చాలాకాలం దుఖాలపాలు అవుతావు పొమ్మని అన్నాడు. ఇలా వారిద్దరూ ఒకరికొకరు శపించుకున్నారు. ఆ యువకుడే ఈ పాము, ఆ కన్య ఎవ్వరో కాదు నీవే అని వాస్తవాన్ని వివరించారు. ఇది లోకంలో అందరికీ తెలుస్తుంది. ధైర్యంగా ఉండమని చెప్పి వాళ్ళు అదృశ్యమైయ్యారు. ఆ దంపతులు ఇద్దరూ సంతోషంగా వారి నగరానికి వెళ్ళిపోయారు. వారిని చూసిన తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఈ చిత్రాన్ని చూసినా, విన్నా, చెప్పినా, చదివినా పరిహారం పొంది సంపదలు పొందగలరని పండితులు ఇప్పటికీ చెబుతున్నారు. ఇది కర్నూలు జిల్లా, వెల్దుర్తి పట్టణ సమీపానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ బ్రహ్మగుండం క్షేత్ర స్థల పురాణం.



స్వామి వారి కోనేరు (బోర్ల ద్వారా అధికారులు నీటితో నింపారు.)

## ప్రత్యేక ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి..ఎంపీడీవో



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలందరికీ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తాహెర్ హుస్సేన్ కోరారు గురువారం చాగలమర్రిలోని మెయిన్ స్కూల్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, నందు మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈనెల 23 నుంచి 30 వరకు పాఠశాలల్లో నిర్వహించబడుతుంది చాగలమర్రి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్, ఎంపీ ఎలిమెంటరీ స్కూల్ మెయిన్, ముత్యాలపాడు నందు కేంద్రాల నిర్వహించడమైనది ఈ కేంద్రాలను ఎంపీడీవో తాహెరు హుస్సేన్, మేజర్ గ్రామపంచాయతీ పరిపాలన అధికారి తారకేశ్వరి, మండల పరిషత్ సీనియర్ సహాయకులు బాల నరసింహుడు, ప్రధానోపాధ్యాయుడు శేషాద్రి, ముందల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, షేక్షావల్లి పాల్గొన్నారు ఆధార్ కేంద్రాల నిర్వహణకు డిజిటల్ అసిస్టెంట్ మధు,విజయ్, మహబూబాషా పాల్గొన్నారు

## ఉరుసు ఉత్సవ పోస్టర్లు విడుదల



**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు పట్టణం లోని కోటవీధి నాభి ఖానా దర్గాలో గురువారం జిందా షాహ మదార్ ఉర్సూ ఉత్సవాల పోస్టర్లలను మదారియా వంశీకులు విడుదల చేశారు. మదారి ఇంటి వంశీయులు మాట్లాడుతూ నవంబర్ 7. గంధం 8 ఉరుసు9కిస్తీ.వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉత్సవాలను కుల మతాలతకు అతీతంగా వందల మంది భక్తులు ఉత్సవాలకు. హాజరవుతున్నారని, వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నవంబర్ 7 తేదీన గంధమును సయ్యద్ మహబూబ్ మదారి ఇంటి నుండి దర్గాకు తీసుకొని వెళదామని,. 8- తేదీన ఉర్సు సాయంత్రం ఫాతిహా.నాతే మై ఫీల్ సమ ఖవ్వాలి కార్యక్రమం ఉంటుదన్నారు. భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మదారియా ఇంటి వంశీకులు సయ్యద్ మహబూబ్ మదారి సయ్యద్ మెహబూబ్ పిర. సయ్యద్ బందే నవాజ్. ఫర్టిలైజర్ సుభాన్.సయ్యద్ అన్వర్ భాష. డాక్టర్ రహమతుల్లా. చాంద్ భాషా. షేక్షా వలి. ఉమర్ భాష. బ్రిలియంట్ స్కూల్ కరస్పెండ్ షాషావలి. సయ్యద్ షేక్షావలి మదారి దూద్ వలి మదారి పాల్గొన్నారు

### టెట్ మినహాయింపుకై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు విద్యా హక్కు చట్టం అమలు 2010 కు పూర్వం ఉన్న ఉపాధ్యాయులు కూడా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) కచ్చితంగా పాస్ కావాలని తీర్పు నిచ్చింది. 2017 న కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టంలో పొందుపరిచినట్లు అందరూ పాస్ కావాలని నిబంధనను గుర్తుచేస్తూ తీర్పునిచ్చింది. కచ్చితంగా ఉపాధ్యాయులందరూ టెట్ పాస్ కావాలని ఇచ్చిన తీర్పుపై న్యాయ సమీక్ష చేసి, పరీక్ష పాస్ నుండి మినహాయింపు ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఏపీటీఎఫ్ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు రివ్యూ పిటిషన్ ఆర్ పి.(సి) డైరీ నంబర్:61041/2025 ద్వారా దాఖలు చేసినట్లు ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మాధవ స్వామి, నగిరి శ్రీనివాసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసి టెట్ మినహాయింపు కోసం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా 2017లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో 2010కి పూర్వం ఆయా డీఎస్సీ ల ద్వారా నియామకమైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ టెట్ పాస్ కావడం నుండి మినహాయింపు ఇచ్చే లాగున సవరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఏపీటీఎఫ్ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న హెచ్, టీచర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పంచలింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) కు చెందిన విద్యార్థిని సాదియా తబస్సు రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం వై వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో ఈ నెల 24నుంచి 26వరకు జరగబోయే 69వ రాష్ట్ర స్థాయి వెయిల్ లిఫ్టింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సాదియా తబస్సు 48కేజీల వెయిట్ కేటగిరిలో పాల్గొంటున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్ మాలిక్ తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా రూ. 2 కోట్ల 10 లక్షలు ఆదాయం.. టిపిఓ రాజేష్



మాట్లాడుతున్న టిపిఓ రాజేష్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ద్వారా ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి 2కోట్ల 10 లక్షలు ఆదాయం వచ్చిందని టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 700 మంది స్థల యాజమాన్యులు ఎల్ఆర్ ఎస్ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రకటించడం నుంచి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఆయా వార్డుల్లో, ప్రధాన ప్రాంతాల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఆర్ఎస్ అవకాశం గురువారం నాటి ముగుస్తుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకోలేని వెంచర్లపై చర్యలు తప్పమన్నారు.

# రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్షులుగా అశ్వద్ధామ

- నందికొట్కూరు అధ్యక్షులుగా నియమించిన ఆర్ పీ ఎఫ్ జాతీయ కమిటీ
- బలిజలు రాజకీయంగా ఎదగాలి
- బలిజల అభివృద్ధికి కృషి చేస్తా..



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** బలిజ కాపుల సంఘటిత చైతన్యం కోసం నిరంతరం కృషిచేసే రాయల్ పీపుల్ ఫ్రంట్‌నందికొట్కూరు అధ్యక్షులుగా మిడుతూరు మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామానికి చెందిన గాంగేయుల అశ్వద్ధామను నియమిస్తున్నట్లు రాయల్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ తిరుమల శెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బలిజకాపు తెలగ ఒంటరులకు అండగా ఉండేందుకు రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో జిల్లా ముఖ్య కేంద్రంలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజ కాపు తెలగ లకు అండగా ఉండేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన అశ్వత్థామను నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినట్లు పేర్కొన్నారు. అశ్వద్ధామ తమ కులానికి చేసిన సేవలను గుర్తించి నందికొట్కూరు అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అశ్వత్థామ మాట్లాడుతూ తనను గుర్తించి నందికొట్కూరు ప్రాంత అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు కేటాయించిన బాధ్యతను నూటికి నూరు శాతం అమలు చేసి రాయలవారి ఆశలను,హామీలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా అశ్వత్థామ హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అశ్వద్ధామను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బలిజలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# బోడబండలో పిరమిడ్ కేంద్రం ఏర్పాటు..

-రూ.60 లక్షలతో నిర్మించిన సింగంశెట్టి బ్రదర్స్

-ప్రారంభించిన ఎమ్మెల్యే కెఈ

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని బోడకొండలోరు 60 లక్షలతో సింగంశెట్టి బ్రదర్స్ నిర్మించిన పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని గురువారం పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఉప్పర్లపల్లి పంచాయతీ బోడబండలో కీర్తిశేషులు సింగంశెట్టి పుల్లయ్య సతీమణి సింగంశెట్టి అచ్చమ్మ గార్ల జ్ఞాపకార్థము వారి కుమారులు సింగంశెట్టి గురునాథ్ సతీమణి సింగంశెట్టి జయమ్మ సహకారంతో నిర్మించిన ధ్యాన కేంద్రమును పత్తికొండ శాసనసభ్యులు శ్యామ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను తప్పకుండా పాటించాలన్నారు. అందుకు ధ్యాన కేంద్రంలో ధ్యానం ద్వారా మంచి ఆరోగ్యం ఉంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సింగంశెట్టి బ్రదర్స్ 60 లక్షలతో నిర్మించిన ధ్యాన కేంద్రంఎంతోమందికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్రం దాత సింగంశెట్టి గురునాథం, సొసైటీ



చైర్మన్‌వేణుగోపాల్, అప్ప ప్రభాకర్, బన్నూరు,నారాయణ, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,శ్రీనివాసులు గౌడ్,బీసీ వెంకటస్వామి, మనోహర్ చౌదరి, ఈశ్వర్ రెడ్డి, కాంట్రాక్టర్ వెంకటేష్,మిద్దె వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, రాము నాయక్ వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంకుమార్ బోడబొండ లో వెలసిన తిమ్మ గురుడు, పక్కిరప్ప స్వాముల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తుల పనులను వేగవంతం చేస్తాం

- పురప్రజలు నీటిని వృధా చేయరాదు..
- రెండు రోజులకొకసారి తాగునీరు అందిస్తాం...
- మున్సిపల్ కమీషనర్ కృష్ణ



మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తు పనులను వేగవంతం చేసి తాగునీటికి అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తామని మున్సిపల్ కమీషనర్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ, పట్టణ వార్డు ప్రజలు తాగునీటి విషయంలో అధికారులకు సహకరించాలన్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలని కోరారు. సాంకేతిక లోపంతో ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తుల యుద్ధ ప్రాతిపదికంగా పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణ ప్రజలకు తాగునీరు రెండు రోజులకొక్కసారి కొళాయిల ద్వారా అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ స్టాంక్లో 30రోజులకు సరిపడే మీరు నిలువ ఉన్నాయన్నారు. దీంతో పాటు నల్ల చెరువు రాంజలలో 45 రోజులకు సరిపడే నీరు నిల్వఉన్నాయన్నారు. డిసెంబరు 15నాటికి ఎల్లెల్సి నీరు నిలిచి పోతాయని, అంతలోపు పనులను పూర్తి చేసి నీటి శాతాన్ని పెంచుకుంటామన్నారు. అవసరమైతే జిల్లా యంత్రాంగంతో చర్చించి ఎల్లెల్సికి మరికొన్ని రోజులు నీరు వదిలేలా చూస్తామన్నారు. ఇదిలా జిల్లాలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకు పరిస్థితులను క్షే త్ర స్థా ం ు ు లో పరిశీలించేందుకు కలెక్టర్ త్వరలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ ట్యాంకు మరమ్మత్తు పనులు పూర్తయితే 310ఎంఎల్ నీటి శాతం నిల్వ ఉండవచ్చని తెలిపారు. పట్టణ ప్రజలు అప్పటి వరకు అధికారులకు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

# ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం నియోజకవర్గ తెదేపా యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డిఅన్నారు. ప్రజా భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా అక్రమ మద్యపాన నివారణ కొరకు గౌరు జనార్ధన్ రెడ్డి కల్లూరు అర్బన్ నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద దివ్య వైన్ షాప్ వద్దకు వెళ్లి మద్యం నాణ్యతను యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్‌కె శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నాయకులు నాగిరెడ్డి, ఫిరోజ్, గంగాధర్ గౌడ్, జనార్ధన్ ఆచారి, శేఖరప్ప, సర్కార్, రామకృష్ణ తదితరులున్నారు.




మద్యం నాణ్యతను ప్రజలకు వివరిస్తున్న గౌరు జనార్ధన్ రెడ్డి

**వైసిపి నాయకులు దుష్ప్రచారం : ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి :** వైసిపి నాయకులు ఇటీవల కల్తీ మద్యం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తమ అవినీతి, అక్రమాలను ఎదుటివారిపై నెట్టడంలో జగన్ పిహెచ్‌డి చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజారంజక పాలన చూసి ఓర్వలేక వైసిపి బురదజల్లే రాజకీయాలకు తెరతీసిందని విమర్శించారు.



సూర్య

శుక్రవారం | 24 అక్టోబరు 2025

# జనాభా లెక్కల ప్రీ టెస్ట్ ఖచ్చితంగా చేయాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో పైలట్ ప్రాతిపదికన జరగనున్న జనాభా లెక్కల ప్రీ టెస్ట్ కార్యకలాపాలు ఖచ్చితత్వంతో సమయపాలనతో సాగేందుకు సంపూర్ణ శిక్షణతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2027 జనాభా లెక్కల ముందస్తు సెన్సిటైజేషన్ కార్యక్రమాలపై నిర్వహించిన జిల్లాస్థాయి శిక్షణా సమావేశంలో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్వో రాము నాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రాబోయే 2027 జనాభా లెక్కల ప్రీ టెస్ట్ కార్యకలా



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

పాలు అత్యంత ప్రాధాన్యమైనవన్నారు. సూపర్‌వైజర్లు, ఎన్యుమలేటర్లు సంపూర్ణశిక్షణ పొంది ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పనిని సమయపాలనతో నిర్దిష్ట విధానంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి పూర్తి చేయాలన్నారు. నవంబర్ 10 నుంచి 30వ తేదీ వరకు మొదటి దశగా ఇళ్ళ జాబితా, ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు తెలియజేసి ఈ దశకు అవసరమైన డిజిటల్ అసిస్టెంట్లకు ముందస్తు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్, జిల్లా గణాంక అధికారి పోతల మోహన్‌రమణ, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ మాధురి పాల్గొని సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. గణాంక అధికారి రమణ మాట్లాడుతూ సెన్సెస్ కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్నాయని అందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లు, డేటా ఎంట్రీ టూల్స్ వినియోగంపై అధికారులు, డీలింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించాలన్నారు.

# కరూలు ఉత్సవ్ వైభవంగా నిర్వహించాలి

**:- కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్**

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు ఖ్యాతిని నలుదిక్కులా చాటి చెప్పేలా కర్నూలు ఉత్సవ్-2025 వేడుకలను వైభవంగా నిర్వహించాలని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ సూచించారు. గురువారం టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య, సభ్యులు మహ్మద్ మియ, కెవీ రమణలు డిఐజిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. టీజీవి కళాక్షేత్రం, ఏపి నాటక అకాడమీ సంయుక్త ఆద్వర్యంలో జరగబోయే కర్నూలు ఉత్సవ్ వివరాలను కళాక్షేత్రం కమిటీ సభ్యులు డిఐజీ దృష్టికి తీసుకెళ్లి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఉత్సవాలను జయప్రదం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. చిన్నతనం నుంచే తనకు పౌరాణిక నాటకాలు అంటే ఇష్టమన్నారు. తెలుగు భాషతో పాటు, కళా రంగాన్ని భావితరాల కోసం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవాలకు తాను హాజరవుతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం సభ్యులు పాల్గొన్నారు.



డిఐజీకి ఆహ్వాన పత్రిక అందచేస్తున్న టీజీవి కళాక్షేత్రం సభ్యులు

# అన్నా క్యాంటీన్‌ల ద్వారా రుచికరమైన ఆహారం అందించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ అన్నా క్యాంటీన్‌ల ద్వారా రుచికరమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ డా.ఏ సిరి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్‌లో



మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

టిఫిన్, భోజన నిర్వహణ గురించి ఐవిఆర్‌ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. ప్రతిరోజు క్యాంటీన్లను తనిఖీ చేసి భోజనం నాణ్యతను తనిఖీ చేస్తున్నారా లేదా..?అని మున్సిపల్ కమీషనర్‌లను ఆరా తీశారు. కమీషనర్లు మాట్లాడుతూ ప్రతిరోజు అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఐవిఆర్‌ఎస్ ఫీడ్ బ్యాక్‌లో వచ్చిన కొన్ని లోపాలపై స్పందిస్తూ శానిటేషన్ లోపాలున్న చోట్ల తక్షణం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశం అనంతరం ఇస్కాన్ వారి హరే కృష్ణ మిషన్ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఇస్కాన్ హరే కృష్ణ మిషన్ ప్రతినిధులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జెసి నూరుల్ కమర్, కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు కమీషనర్లు విశ్వనాథ్, కృష్ణ, గంగిరెడ్డిలు పాల్గొన్నారు.

# హాల్తి లింగేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే, ఎంపి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద హాల్తి గ్రామంలో గురువారం హాల్తి లింగేశ్వరస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు, ఎంపి బస్తిపాటి నాగరాజులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే, ఎంపిలకు ఘన స్వాగతం పలికారు.



స్వామి వారికి పూజలందుకుంటున్న ఎమ్మెల్మే, ఎంపి

అనంతరం స్వామి వారి ఆలయంలో ఎంపి, ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపి నిధుల కింద రూ.40లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ కళ్యాణ మండపానికి వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హోటల్ శ్రీనివాసులు, పెద్ద హాల్తి తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరులను చూతము రారండి

**- పకృతి అందాల ఆధ్యాత్మిక క్షేత్రం యాగంటి**
**-నానాటికి పెరుగుతున్న నంది**
**-కాకులు కానరాని క్షేత్రం**
**-ఏకశిలలో ఉమామహేశ్వరులు**



ఆలయగోపురం





యాగంటి ఉమామహేశ్వరులు,



అంతకంతకు పెరుగుతున్న నందివిగ్రహం



ఆకాశదీపం

**బనగానపల్లె మేజర్ న్యూస్:** బనగానపల్లె పట్టణానికి అతి సమీపంలో వెలిసిన ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి క్షేత్రం ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ఈ క్షేత్రం ప్రకృతి సౌందర్యం, అందచెందాలతో భక్తులను ఎంతో ఉల్లాసాన్ని అందిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు జిల్లాలో ప్రాముఖ్యత సంతరించుకున్న శైవ క్షేత్రంగా బాసిల్లుతుంది. ఎత్తైన పర్వత సానువులు మధ్య చుట్టూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం , సేలయేటి గలగలమధ్య ముక్కంటి పరమేశ్వరుడు విగ్రహ రూపం వెలిసి శైవ క్షేత్రంగా ఈ యాగంటి నిత్యం వందలాదిమంది భక్తులు క్షేత్రాన్ని దర్శించుకుంటారు. ఆధునికత పొందుతున్న క్షేత్రాలమాదిరి కాకుండా ఎంతో ప్రశాంతత ఆహ్లాదకరమైన వాతావరణానికి మారుపేరుగా నిలిచింది యాగంటి క్షేత్రం శ్రీ ఉమామహేశ్వరులు లింగం ఆకృతిలో కాకుండా విగ్రహ రూపంలో ఉండటం ఇక్కడ యొక్క ప్రత్యేకత చరిత్రకందని కాలంలో ఎవరో యోగికి దైవ సాక్షాత్కారం అయినప్పుడు నేను గంటిని అని పలుకగా అంటే నేను చూచితిని అనగా కాలక్రమేనా యేగంటి మారి ఇప్పుడు యాగంటిగా స్థిరపడి ఉంది అని పురాణాలు చెబుతున్నారు. నిర్మల జలధార ఎక్కడ ప్రవహిస్తూ నిరంతరం ఇక్కడ ఉన్న రెండు కోనేరులు నిండుగా ఉండును. యాగంటి నందు వెంకటేశ్వర, ఈశ్వర, కుమారస్వామి గవిలో ఉండటం ముఖ్య విశేషం వెంకటేశ్వర స్వామి గవిలో భూమార్గం ఉందని పెద్దలు చెబుతారు. యాత్రికులు ఈ భూమార్గం ద్వార ప్రయాణించాలని చూసినా చీకటిగా ఉండటం వల్ల వెల్లలేక వెనక్కి తిరిగి వస్తుంటారు. యాగంటి ప్రాముఖ్యత గురించి తెలుసుకొనేందుకు ఇక్కడ ఉన్న శాసనాల ప్రకారం విజయనగర రాజులు నిర్మించినట్లు తెలుస్తుంది.

**స్థల ప్రాశస్యం:** ఎర్రమల్ల పర్వత శ్రేణుల కొందరు బోయలు కుందేళ్లను వేటాడుతుండగా ఒక్కపొదలో దూరిన కుందేలు అదృశ్యమైందని పొదలు తొలగించి చూడగా అక్కడ ఉమామహేశ్వరుని ప్రతిమ కనిపించడంతో అక్కడే బోయలు ఆలయ నిర్మాణం చేసినట్లు స్థల పురాణాల్లో ఉంది. ఈ ప్రాంతంలో అగశ్య మహాముని యాగంటిస్వామిని సేవించినట్లు పురాణాలలో ఉంది. కాలజ్ఞాన తత్తవేత్త శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు కూడా ఈ క్షేత్రం ఉమామహేశ్వరులనుసేవిస్తూ శంకర గృహాలలోకాలజ్ఞానాన్ని లిఖించినట్లు ఆధారలు ఉన్నారు. యాగంటి పుష్కరినిలోకి నందినోటి నుండి నీరు ఎల్లవేళల ప్రవహించడం ఇక్కడి విషేసం ఈ పుష్కరినిలో స్నానం ఆచరిస్తే పాపాలు హరించి పుణ్యం కలుగుతుందిని నమ్మకం, యాగంలో క్షేత్రంలో ప్రతి ఏటా శివరాత్రి, కార్తీకమాస ఉత్సవాలకు కర్నూలు జిల్లానుండే గాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. స్వామికి ఎదురుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న బసవన్న పెరుగుతున్నట్లు చెబుతారు. ఆలయ నిర్మాణం శిల్పికళా నైపుణ్యం పలు ఆశ్చర్యాలకు గురి చేస్తూ కోనేటి స్నానం భక్తులను ఆనందసాగరంలో ముంచెత్తుతాయి. యాగంటి పుణ్యక్షేత్రం సమీపంలోని కొండగుహలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఇంతటి పరమ పవిత్రమైన క్షేత్రం నందు సుమారు 350అడుగుల ఎత్తులో గల ఆకాశ దీపాన్ని వెలిగించడం భక్తిపూర్వక సహజ కృత్యం యాగంటి శిఖర జ్వాల పరమపవిత్రం మాటల్లో చెప్పని అనుభూతి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో అర్చకులుగా ఉన్న చెన్నయ్య ఎత్తైన శిఖరంపై ఉన్న ఆకాశదీపాన్ని వెలిగించి సాహకృత్యం అర్చకులదే శివరాత్రి, కార్తీకమాసాలలో తమ కోరికలను తీర్చుకునేందుకు జ్యోతి రూపంలో దీపాలను వెలిగించడం పరిపాటి, దీపం జ్యోతి పరబ్రహ్మ అనడం ఆనవాయితీగా జరిగిందని ఆకాశదీప విశిష్టతను అర్చకులు తెలిపారు. అదే విధంగా పూర్వం అగశ్యముని యాగంటి క్షేత్రం నందు తపస్సు చేసుకుంటు ఉండగా రాకాసుడు అనే రాక్షేసుడు వచ్చి (కాకి) కావుకావు అని అరవడం వలన అగశ్య మహాముని తపస్సుకు భంగం వాటిల్లడంతో కోపోద్రుకుడైన కాకాసురిడికి శాపం వశిగను ఆనాటి శాపంచేతనే నేటి వరకు యాగంటి క్షేత్ర పరిసర ప్రాంతాలలో కాకి (శనీశ్వరుడికి ప్రవేశం లేదని) అర్చకులు తెలిపారు. ఆకాశదీపాన్ని వెలిగిస్తే సకల శనిదోషాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. యాగంటి క్షేత్రం తరలివచ్చే భక్తుల కోసం శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం, ఆర్యవైశ్య అన్న సత్రం, రెడ్ల సత్రం, బ్రాహ్మణ సత్రాలలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు



కోనేరు( పెద్ద పుష్కరిణి)